క్లుప్తంగా

అందుబాటులోకి రానున్న ఐఓసీ సేవలు



సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్: పట్టణ శివారులో చేపట్టిన సమీకృత కార్యాలయ భవన నిర్మాణ పనులను శనివారం ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ పరిశీలించారు. ఈనెల 6వ తేదీన మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ఐఓసీ భవనాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. డివిజన్ స్థాయి 17 శాఖలు ఈ భవనంలోకి రాబోతున్నట్లు చెప్పారు. ఇకపై అన్ని సేవలు ఒకేచోట ప్రజలకు అందనున్నాయన్నారు. ఆయన వెంట జెడ్పీ వైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, మాజీ జెడ్పీటీసీ బీలునాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వానం



ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు ఆహ్వానపత్రికను అందిస్తున్న నాయకులు

దుబ్బాకటౌన్: నూతన సంఘం ప్రారంభోత్సవానికి రావాలని ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు పట్టణ వడ్రంగి సంఘం ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో ఆహ్వానపత్రికను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల్లో వెలుగులు నింపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం పేదవర్గాలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మాత్రమే వాడుకుంటుందన్నారు. కార్యక్రమంలో వడ్రంగి సంఘం నాయకులు నాగభూషణం, వెంకట్రాజం, ప్రవీణ్‌కుమార్, రాజు పాల్గొన్నారు.

ఆర్టీసీకి ఆదాయం.. కార్మికుల ఆనందం



డిపో ఎదుట సిబ్బంది సంబరాలు

హుస్నాబాద్: రాఖీ పండగ సందర్భంగా రాష్ట్ర స్థాయిలోనే హుస్నాబాద్ ఆర్టీసీ డిపోకు రికార్డు ఆదాయం వచ్చింది. దీంతో శనివారం డిపో ఎదుట ఆర్టీసీ సిబ్బంది, ఉద్యోగులు సంబరాలు నిర్వహించారు. రూ.12,74,938 అత్యధిక ఆదాయం రాగా 31,793 మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 4వ స్థానం, కరీంనగర్ రీజియన్ పరిధిలో రెండోస్థానంలో నిలవగా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్వయంగా ఫోన్ చేసి డిపో సిబ్బందికి అభినందనలు తెలిపారు. డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఇదే స్ఫూర్తితో ఇకముందు కూడా అత్యధిక ఓఆర్ తీసుకువచ్చి డిపోను లాభాల బాటలో తీసుకురావాలని కోరారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

మద్దూరు(హుస్నాబాద్): చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కోరుతూ శనివారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయింది. దూళ్మిట్ట మండల కేంద్రంలో జేఏసీ నాయకులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. డివిజన్ ప్రకటించకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఆలేటి యాదగిరి, రామడుగు బాలరాజు, కమాలకర్ యాదవ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు సీట్లు కేటాయించాలి



మాట్లాడుతున్న నాయకులు

కొమురవెల్లి(సిద్దిపేట): ముదిరాజ్‌లకు బీఆర్ఎస్ అసెంబ్లీ సీట్లు కేటాయించాలని మాజీ సైనికుల ఫెడరేషన్ చైర్మన్ మాచర్ల భిక్షపతి అన్నారు. శనివారం మండలంలోని కొమురవెల్లి, అయినాపూర్, తపాస్‌పల్లిలో ముదిరాజ్‌లను కలిశారు. అనంతరం తపాస్‌పల్లిలో మత్స్యకార్మిక జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారితో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు రూ.62 లక్షల మంది ముదిరాజ్‌లు ఉంటే సీఎం కేసీఆర్ ఒక్కరికి కూడ ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. ఇప్పటికైనా కేటాయించకపోతే బీఆర్ఎస్‌ను ఓడిస్తామని హెచ్చరించారు.



హుస్నాబాద్: నివాళులర్పిస్తున్న పొన్నం ప్రభాకర్, అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి



చేర్యాల(సిద్దిపేట): వైఎస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయని నాయకులు కొనియాడారు. శనివారం ఆయన వర్ధంతిని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా నివాళులర్పించారు. హుస్నాబాద్‌లో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ.. అట్టడుగు వర్గాలకు సంక్షేమ ఫలాలు అందేలా రూపకల్పన చేసిన మహనీయుడు వైఎస్సార్ అని కొనియాడారు.



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిద్దిపేట పట్టణంలో..



దుబ్బాకలో..



ములుగు(గజ్వేల్): వంటిమామిడిలో..



వర్గల్‌లో..



ప్రజ్ఞాపూర్‌లో..



మద్దూరులో..

చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి



సమావేశంలో జేఏసీ నాయకులు

జేఏసీ చైర్మన్ పరమేశ్వర్

చేర్యాల(సిద్దిపేట): చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని కోరుతూ జేఏసీ ఇచ్చిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. శనివారం పట్టణ కేంద్రంతో పాటు నాలుగు మండలాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు బంద్ పాటించాయి. ఈసందర్భంగా జేఏసీ చైర్మన్ రామగళ్ల పరమేశ్వర్ మాట్లాడుతూ.. రెవెన్యూ డివిజన్ విషయంలో ప్రజలు రాజకీయ పరమైన నిర్ణయం తీసుకోకముందే, విపక్షాలకు రాజకీయ అంశంగా మారకముందే ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఉద్యమంలో భాగంగా ఈనెల 5న రిలే నిరాహార దీక్షలు ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. అలాగే ఈ నెల 22న దుద్దెడ–జనగామ జాతీయ రహదారి దిగ్బంధం, సడక్ బంద్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ, అఖిలపక్ష నాయకులు ఆగంరెడ్డి, మల్లారెడ్డి, కళావతి, అశోక్, అంజయ్యగౌడ్, మహేందర్, బాల్‌రాజు, కమలాకర్, భాస్కర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తులకు ప్రోత్సాహం

గజ్వేల్‌రూరల్: గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. బూర్గుపల్లిలో శనివారం సర్పంచ్ విజయవర్ధన్‌రెడ్డితో కలిసి లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే అత్యధిక గొర్రెలు కలిగిన రాష్ట్రంగా తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని దిలాల్‌పూర్‌లో 8 యూనిట్లు మంజూరు కాగా ఆగ్రామ సర్పంచ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు అబ్దుల్, నాయకులు రమేష్‌గౌడ్, రాజు, మల్లేశం, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేస్తున్న నాయకులు

విద్యార్థికి అభినందనలు



వర్షిత్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

గజ్వేల్‌రూరల్: ప్రజ్ఞాపూర్‌లోని సేయింట్ మేరీస్ విద్యానికేతన్‌కు చెందిన విద్యార్థి స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపిక ఎంపిక కావడంపై ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసింది. పిడిచెడ్‌కు చెందిన పంగ వర్షిత్ ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికలు జరగగా అత్యుత్తమ ప్రతిభ చాటి ఎంపికయ్యాడు. శనివారం ప్రిన్సిపాల్ విజయపాల్‌రెడ్డి అభినందించారు.

మొక్కజొన్నపై అడవి పందుల దాడి

దౌల్తాబాద్(దుబ్బాక): మండల పరిధిలోని లింగాజుపల్లిలో శనివారం అడవి పందులు మొక్కజొన్న పంటలను ధ్వంసం చేశాయి. రైతు బుచ్చయ్య ఫిర్యాదు మేరకు ఏఈఓ ప్రవీణ్ పంటను పరిశీలించారు. నష్టపోయిన పంట వివరాల నివేదికను ఫారెస్ట్ అధికారులకు పంపిస్తామని చెప్పారు.

ఓటు వజ్రాయుధం

కొండపాక(గజ్వేల్): ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని గజ్వేల్ ఆర్డీఓ బన్సీలాల్ అన్నారు. మండల పరిధిలోని దుద్దెడలో ఓటరు నమోదు ప్రక్రియను శనివారం పరిశీలించారు. గ్రామంలో 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కును కలిగి ఉండేలా చూసుకోవాలని బీఎల్‌ఓలకు సూచించారు. ఆర్ఐ బాలకిషన్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికై పోరాటం



మాట్లాడుతున్న విరాహత్ అలీ

గజ్వేల్‌రూరల్: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు కొనసాగించనున్నట్లు టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్‌అలీ అన్నారు. శనివారం గజ్వేల్‌లో నిర్వహించిన టీయూడబ్ల్యూజే జిల్లా శాఖ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతోపాటు హెల్త్‌కార్డుల సాధనకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామన్నారు. జిల్లా అధ్యక్షుడు రంగాచారి మాట్లాడుతూ ఈనెల 10న సిద్దిపేటలో జిల్లా మహాసభ నిర్వహణకు నిర్ణయించామని తెలిపారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్, నాయకులు ఎల్లారెడ్డి, కృపాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టై, బెల్టుల పంపిణీ

చేర్యాల(సిద్దిపేట): పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో నైపుణ్యతను పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సమగ్ర శిక్ష సిద్దిపేట సెక్టోరియల్ అధికారి భేతి భాస్కర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని తాడూరు ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో వివేకానంద విజ్ఞాన్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే గ్రామానికి చెందిన మూటకోడూరు చక్రపాణి విద్యార్థులకు అందించిన టై, బెల్టు, ఐడీ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు జ్యోతి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

జనగామ టికెట్ కేటాయించండి

చేర్యాల(సిద్దిపేట): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని శనివారం ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్‌గౌడ్ హైదరాబాద్‌లోని నివాసంలో కలిశారు. జనగామ టికెట్ కేటాయించాలని కోరారు. 25 ఏళ్లుగా పార్టీ బలోపేతానికి కృషి చేసినట్లు వివరించారు. ఆయన వెంట జనగామ జిల్లా మాజీ అధ్యక్షుడు కేవీఎల్ఎన్ రెడ్డి ఉన్నారు.



కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న సురేష్‌గౌడ్

కోర్టు తీర్పుతో వరించిన పదవి

వార్డు సభ్యుడిగా బాలేశం ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం అనంతరం ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎంపీడీఓ రాంరెడ్డి

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామ పంచాయతీ 5వ వార్డు సభ్యుడు బింగి వెంకటేశ్ ఎన్నిక చెల్లదంటూ రెండో స్థానంలో నిలిచిన కానుగుల బాలేశంను కొనసాగించాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ కందూరి కవ్వ సమక్షంలో ఎంపీడీఓ రాంరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీఓ వీర్రరాజు బాలేశంతో వార్డు సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయించారు. త్వరలో వార్డు సభ్యుల అంగీకారం మేరకు ఉపసర్పంచ్ పదవికి ఎన్నిక నిర్వహిస్తామని ఎంపీడీఓ వెల్లడించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



అక్కన్నపేట: కబడ్డీ ఆడుతున్న ఎంపీపీ మాలోతు లక్ష్మి, జెడ్పీటీసీ మంగ

జగదేవ్‌పూర్(గజ్వేల్): క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం పడుతాయని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం జగదేవ్‌పూర్‌లో ఎస్‌జీఎఫ్ క్రీడలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలేషంగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు ఏక్బాల్, సర్పంచ్ లక్ష్మి, ఎంఈఓ ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



జగదేవ్‌పూర్: మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

అక్కన్నపేట(హుస్నాబాద్): మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మండల స్థాయి క్రీడా పోటీలను శనివారం ఎంపీపీ మాలోతు లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు భూక్య మంగ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈఓ నర్సింహారెడ్డి, సర్పంచ్ ముత్యాల సంజీవ్‌రెడ్డి, ఎంపీటీసీ పెసరు సాంబరాజు, హెచ్ఎం మాలోతు గంగాధర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాత ముత్యంరెడ్డి



తొగుట: నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి



దుబ్బాక: రోగులకు పండ్లను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

దుబ్బాక/తొగుట(దుబ్బాక)/దౌల్తాబాద్: మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి పేద ప్రజల సంక్షేమానికి కృషి చేశారని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. శనివారం ఆయన వర్ధంతిని పురస్కరించుకొని నివాళులర్పించారు. దుబ్బాక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. తొగుట మండలంలోని తుక్కాపూర్‌లోని ముత్యంరెడ్డి స్మృతివనంలో చెరుకు శ్రీనివాస్‌రెడ్డి వైఎస్సార్ చిత్రపటానికి, ముత్యంరెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాములు ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

గజ్వేల్ ఏసీపీ రమేష్

గజ్వేల్‌రూరల్: విద్యార్థినులు చైతన్యవంతులై ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గజ్వేల్ ఏసీపీ రమేష్ సూచించారు. పట్టణంలోని బాలికల ఎడ్యుకేషన్ హబ్ ఆవరణలో గల కేజీబీవీలో శనివారం చట్టాలు, సైబర్ నేరాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఇబ్బందులకు గురిచేసినట్లయితే 100 లేదా షీటీం వాట్సాప్ నంబర్ 8712667434కు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా వల్ల కలిగే లాభ నష్టాలపై వివరించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ అనురాధ, ప్రిన్సిపాల్ లలిత, ఎస్ఐలు పర్శురాములు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఏసీపీ రమేష్

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ రామకృష్ణ అన్నారు. పట్టణంలోని పారుపల్లి వీధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడపవద్దని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటరమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ 5న మండల సమావేశం

అక్కన్నపేట(హుస్నాబాద్): ఈనెల 5వ తేదీన అక్కన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మాలోతు లక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ కొప్పుల సత్యపాల్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

◆ ఉద్యోగులకు వైద్య పరీక్షలు

బెజ్జంకి(సిద్దిపేట): పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగులకు బెజ్జంకి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈశిబిరాన్ని ఎంపీపీ లింగాల నిర్మల ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాము, మండల కోఆప్షన్ సభ్యులు పాకాల మహిపాల్‌రెడ్డి, ఆస్పత్రి సూపర్‌వైజర్ గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు, వివిధ శాఖల ఉద్యోగులు, పాల్గొన్నారు.

◆ మత్స్యకారులకు వృత్తి నైపుణ్య పరీక్షలు

మద్దూరు(హుస్నాబాద్): దూళ్మిట్ట మండలంలోని లింగాపూర్‌లో ముదిరాజ్ కులస్తులకు జిల్లా ఫిషరీస్ ఏడీ మల్లేశం ఆధ్వర్యంలో మత్స్యకారులకు వృత్తి నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఏడీ మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన మదిరాజ్ కులస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

◆ నూతన నియామకం



కొండపాక(గజ్వేల్): ఆర్ఎంపీ, పీఎంపీ సంఘం మండల నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మిద్దె శంబయ్య, ఉపాధ్యక్షుడిగా ఎస్.భాస్కర్, కార్యదర్శిగా నరేశ్, కోశాధికారిగా టి.శ్రీనివాస్, సలహాదారులుగా ఆర్. శ్రీనివాస్, కె.చంద్రమౌళి, ఎం.గోపాల్‌ను ఎన్నుకున్నారు.

◆ కుట్టు మిషన్ ద్వారా ఉపాధి

నంగునూరు(సిద్దిపేట): ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ద్వారా మహిళలు ఉపాధి పొందాలని సర్పంచ్‌ల ఫోరం మండల ఉపాధ్యక్షుడు తిప్పని రమేశ్ అన్నారు. మంత్రి హరీశ్‌రావు సహకారంతో గట్లమల్యాలలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు.

◆ బీసీలంతా ఏకం కావాలి

మర్కూక్(గజ్వేల్): బీసీలు రాజ్యాధికారం కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని బీసీ ఐక్య వేదిక నియోజకవర్గ నేతలు కామల్ల ఐలయ్య, గాడిపల్లి భాస్కర్, సింగం సత్తయ్య పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని అంగడికిష్టాపూర్‌లో మండల బీసీ కులాలతో సమావేశం నిర్వహించారు. బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. 5న గజ్వేల్‌లో బీసీల సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం మండల బీసీ ఐక్య వేదిక మండల కన్వీనర్‌గా స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

◆ మండల స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేట అర్బన్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్టు మండల విద్యాధికారి యాదవరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 4న బాలికలకు, 8న బాలురకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

◆ ఎన్ఎస్‌యూఐ నిరసన దీక్ష

కోహెడ(హుస్నాబాద్): మెగా డీఎస్సీని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. నియోజకవర్గ అధ్యక్షుడు సనత్‌రెడ్డి మాట్లాడుతూ.. జీఓ నంబర్ 15, 16, 17కు ఆమోదం తెలపాలన్నారు. కార్యక్రమంలో రంజిత్‌రెడ్డి, దినేష్, రమేష్, కార్తీక్, పాల్గొన్నారు.

◆ నిధులు మంజూరు చేయాలని వినతి

మద్దూరు(హుస్నాబాద్): మంత్రి హరీశ్‌రావును హైదరాబాద్‌లోని తన నివాసంలో శనివారం మద్దూరు మండలంలోని రేబర్తికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాంపల్లి చంద్రశేఖర్ కలిశారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు.

◆ పరామర్శ

కొండపాక(గజ్వేల్): ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిని ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల డీసీసీబీ చైర్మన్లు పోచారం భాస్కర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. దేవేందర్‌రెడ్డి తల్లి లక్ష్మి ఇటీవల మరణించగా దేవేందర్‌రెడ్డిని పరామర్శించి లక్ష్మి చిత్రపటానికి నివాళులర్పించారు.

స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపిక

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల పట్టణ కేంద్రంలోని పెద్దమ్మగడ్డ ఎంపీపీఎస్‌లో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని గొల్లపల్లి శృతి స్పోర్ట్స్ స్కూల్‌కి ఎంపికైనట్లు పాఠశాల పీఈటీ రఫత్ తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థిని అభినందించారు.